జమ్మికుంట వారసంతలో వొడితల ప్రణవ్ పర్యటన



మార్కెట్ వ్యాపారులతో ఆప్యాయంగా పలకరింపు.. వ్యాపారులకు అండగా ఉంటామని భరోసా

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 27/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణం లోని మంగళవారం వారసంతలో హుజు రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారసంతలో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపా రులను ఆప్యా యంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారులకు, చిరు వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది. వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమ దృష్టికి తీసుకురావాలి. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం" అని భరోసా కల్పించారు.

పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురు దెబ్బ: గులాబీ గూటికి హస్తం నేతలు



భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు.

సంగారెడ్డి జిల్లా/ పెద్ద శంకరంపేట / అక్టోబర్ 27 / అక్షరం న్యూస్:పెద్ద శంకరంపేట మండలంలోని కోళ్లపల్లి, గొట్టిముక్కల గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమ క్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కోళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీ టీసీఅన్నహట్కార్ గణేష్ రావు పటేల్, మాజీ పార్టీ అ ధ్యక్షుడుచాకలినరేష్, గొట్టిముక్కల గ్రామానికి చెందిన తోటయాదగిరి, పెరుమాండ్లనర్సింలుతోపాటుపలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసం దర్భంగా బిఆర్ఎస్. నాయకులుమాట్లాడుతూ, మాజీ ఎ మ్మెల్యే మహారెడ్డి భూపాల్రెడ్డినాయకత్వం పైవిశ్వా సం తోపలువురు పార్టీలోచేరడం సంతోషకరమని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మందినాయకులు,కార్యకర్తలుబీఆర్ఎస్‌లోచేరేఅవకాశంఉందనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోమాజీఎంపీపీ.జంగంశ్రీనివాస్,మాజీరైతుబంధుఅధ్యక్షుడు.సురేష్గౌడ్.మాజీఎంపీటీసీ లుదత్తు,దామోదర్,చంద్రకాంత్,సంగమేశ్వర్,ఆగమయ్య, ప్రభాకర్, రాజు తో పాటు పలువురుబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- మాజీ మంత్రి హరీష్ రావు కూ ఆహ్వాన పత్రిక అందజేత.

నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామం లో వచ్చే నెలలో మూడు రోజులపాటు జరిగే శ్రీ లక్ష్మి అ నంతశయన స్వామి ఆలయ పునర్ నిర్మాణం, శిఖర ప్ర తిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని మాజీఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆ ధ్వర్యంలోమర్యాదపూర్వకంగా కలిసి గ్రామ పెద్దలు ఆహ్వానించార. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులుసాయిరెడ్డి,సర్పంచ్భూపాల్,ఉపసర్పంచ్.భూమయ్య,గ్రామపార్టీఅధ్యక్షులుపోచ య్యఅడ్వకేట్.రవీందర్.చారి గ్రామపెద్దలుయువకులుతదితరులు ఉన్నారు.

ప్రతిభ చాటిన గిరిజన విద్యార్థినులకు హరీష్ రావు సన్మానం..

ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన సుకన్య, శైలజకు ప్రత్యేక అభినందనలు.



నారాయణఖేడ్ / అక్టోబర్27/ అక్షరం న్యూస్ :నారా యణఖేడ్ మండలం ర్యాకల్ పరిధిలోని చల్లగిద్దతాండా కు చెందిన నిరుపేద గిరిజన విద్యార్థినులు సుకన్య, శైలజ ఎంబీబీఎస్‌లో సీట్లుసాధించడం పట్లమాజీమంత్రితన్నీరు హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రతిభచాటిన విద్యార్థినులను శాలువాలతో సత్కరించి ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, తీవ్రమైన ఆర్థికఇబ్బందులు ఉన్నప్పటికీ నిరుపేదగిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థినులు పట్టుదలతో చదివి ఎంబీబీఎస్‌లో సీట్లుసాధించడం గర్వకారణమని కొనియాడారు.వారికృషి,క్రమశిక్షణ నేటి సమాజంలో ఎంతో మం దికిస్ఫూర్తిదాయకమనిఅన్నారు.సుకన్య, శైలజ భవిష్య త్తులో ఉత్తమ వైద్యులుగా రాణించి, ప్రజలకు వైద్య సే వలుఅందిస్తూ ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థినుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దసరాపండుగతో నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోకు రూ.2.17 కోట్ల ఆదాయం



సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/ అక్టోబర్ 27/ అక్షరం న్యూస్:దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ జి ఈస్ ర్ టీ సీ) నారాయ ణఖేడ్ డిపోకు రూ.2.17 కోట్ల ఆదాయం లభించింది. అక్టోబర్ 9 నుంచి 26వ తేదీ వరకు మొత్తం రూ.2 కోట్ల 17 లక్షల ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ తెలిపా రు. పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా సంస్థ తరఫున అవసరమైన బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించి సంస్థను ఆదరించిన ప్రయాణికులకు ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సమయంలో శాం తిభద్రతల పరిరక్షణకు సహకరించిన పోలీస్ శాఖకు, ప్ర జలకు సమాచారాన్ని అందించిన మీడియా మిత్రులకు ,డిపోఆదాయం పెంపునకు అంకితభావంతో కృషిచేసినడ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులకుహృదయపూర్వకధన్యవాదాలు తెలియజేశారు. డిపోసిబ్బందిసమష్టి కృ షి, ప్రయాణికుల ఆదరణతో ఈ ఆదాయాన్ని సాధించ డం ఆనందంగా ఉందనిపేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవ లుఅందిస్తూ, సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చే యాలని డిపో మేనేజర్ కోరారు.

ఎల్‌నినో ఎఫెక్ట్‌తో భద్రాద్రి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి!

- సింగరేణిలో కొత్త బొగ్గు బ్లాకులు సంస్థకే కేటాయించాలి..
- కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేపట్టాలి!.
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ, కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు.



హైదరాబాద్ / అక్టోబర్ 27 / అక్షరం న్యూస్ –: తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యవర్గం, కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఈ నెల 26, 27 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పార్టీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్‌కే షబీర్ పాషా, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కౌన్సిల్ సభ్యులు మిరియాల రంగయ్య సమావేశంలో జిల్లా పరిస్థితులను, గతంలో నిర్వహించిన ఉద్యమాలు, ప్రజా పోరాటాల వివరాలను రాష్ట్ర కార్యవర్గానికి వివరించారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సమావేశంలో వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ ఏడాది పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను డిసెంబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 15 వేల పార్టీ సభ్యత్వాలను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలిసారిగా ఆన్‌లైన్ విధానంలో సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సుమారు 20 వేల మంది మహిళలను సమీకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ నవంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అఖిల భారత ఆదివాసీ మహాసభను జనవరి మూడో వారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నిర్వహించాలని నిర్ణయించారు. సుమారు తొమ్మిది రాష్ట్రాల నుంచి 20 వేల మంది ఆదివాసీ ప్రతినిధులు పాల్గొనేలా మహాసభను నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని తీర్మానించారు.సీతారామ ప్రాజెక్టును ఎల్లందు సమీపంలోని రోళ్లపాడు ప్రాంతానికి అనుసంధానించాలని సమావేశం డిమాండ్ చేసింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రజలపై భారాన్ని తగ్గించాలని కోరుతూ పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సింగరేణి సంస్థలో ఎన్నికలు నిర్వహించడం సమంజసం కాదని సమావేశం అభిప్రాయపడింది. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాకులను కేటాయించి, వాటిని సంస్థ ఆధ్వర్యంలోనే అభివృద్ధి చేయాలని తీర్మానించింది. కొత్త బొగ్గు బ్లాకుల్లో బొగ్గు వెలికితీత పనులను సింగరేణి కార్మికులతోనే నిర్వహిస్తూ సంస్థను బలోపేతం చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఆదివాసీల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని సమావేశం నిర్ణయించినట్లు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్‌కే షబీర్ పాషా, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కౌన్సిల్ సభ్యులు మిరియాల రంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమమే లక్ష్యం



ఎల్లారెడ్డిలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం.. త్వరలో మండల కమిటీ ఏర్పాటు.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 27/అక్షరం న్యూస్: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, కార్మికులకు ప్రభుత్వ ప్రయో జనాలు అందించడమే లక్ష్యంగా త్వరలో ఎల్లారెడ్డిలో భవన నిర్మాణ కార్మిక సంఘం పూర్తి స్థాయి మండల క మిటీని ఏర్పాటు చేయనున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ తెలిపారు.భవననిర్మా ణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమల ఐలన్న ఆదే శాల మేరకు మంగళవారం ఎల్లారెడ్డిలో రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి ఉప్పు సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్మాణరంగ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం బలోపేతం,మండల కమిటీ ఏర్పాటు, కా ర్మికులకు సంక్షేమ పథకాలు అందించే అంశాలపై చర్చిం చారు.త్వరలో ఏర్పాటు చేయనున్న మండల కమిటీలో నిర్మాణ రంగానికి చెందిన 14 విభాగాల నుంచి ఇద్దరు చొప్పున కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు తెలి పారు. తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెం టర్లు, పెయింటర్లు, వెల్డర్లు, సెంట్రింగ్ మేస్త్రీలు, టైల్స్ మే స్త్రీలు, లేబర్లు తదితర విభాగాలకు చెందిన కార్మికులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

- ప్రతి కార్మికుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి.

ఎల్లారెడ్డి ప్రాంతంలోని ప్రతి నిర్మాణ రంగ కార్మికుడిని గు ర్తించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కమి టీ సభ్యులు కృషి చేస్తారని తెలిపారు.అర్హులైన కార్మికు లకు తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మం డలి సభ్యత్వం, లేబర్ కార్డులు పొందే విషయంలో సహా య సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.కార్మికుల కు ప్రభుత్వపరంగా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించి, వారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చే సు కునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిర్మాణ రంగ కార్మికులందరూ సంఘటితంగా ఉండి, తమ సమ స్యల పరిష్కారానికి సంఘం ద్వారా ముందుకు రావాల ని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా నాయకులు తన్నీరు చిరంజీవి,ఎం. నారా యణ,ఎర్ర సంగమేశ్వర్, అబ్దుల్ రజాక్, తిరుపతయ్య, ముహమ్మద్ ఖమ్రుద్దీన్, ముహమ్మద్ అమీరుద్దీన్,ము హమ్మద్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం



వేధింపులకు గురైతే 1098కు సమాచారం ఇవ్వాలి: న్యాయమూర్తి: ఎం సుష్మ

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 27/అక్షరం న్యూస్: విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలి గి ఉండాలని ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సు ష్మ సూచించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూ ల్లో నిర్వహించిన న్యాయ చైతన్య అవగాహన సదస్సు లో ఆమె విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా న్యాయమూర్తి సుష్మ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఏవైనా సమస్యలు ఎదుర్కొం టే అక్కడ ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో తమ స మస్యలను తెలియజేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 10 98 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలి పారు.

ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉం చుతామని భరోసా ఇచ్చారు.విద్యార్థులు కష్టపడి చదు వుకొని ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో ప్రయోజ కులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చట్టాలపై అవగాహ న కలిగి ఉండటం ద్వారా సమస్యలను ధైర్యంగా ఎదు ర్కొ నే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్, పాఠశా ల ప్రిన్సిపల్ గాంధీ, ఎస్ఐ-2 సుబ్రహ్మణ్య చారి, ఉపా ధ్యాయులు అల్తమాష్ జహంగీర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, రాజశేఖర్, బలవంతరావు, విద్యా రమణ తదిత రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం జేఏసి సమ్మెకు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మద్దతు...

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు సంఘీభావం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 27/అక్షరం న్యూస్: ఎన్ హెచ్ ఎం జేఏసీ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా కామారెడ్డిలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు మద్ద తు తెలపాలని కోరుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులు మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను కామారెడ్డిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తమ సమ స్యలు, డిమాండ్లను ఆయనకు వివరించి, సమ్మెకు మద్ద తు ప్రకటించాలని కోరారు.దీనిపై మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ సానుకూలంగా స్పందించారు. సమ్మె శి బిరాన్ని సందర్శించి, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కు తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తానని తెలిపా రు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు స హాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

అక్రమ ఇసుక తవ్వకాలపై పోలీసుల దాడి

- ఏడుగురు పట్టివేత.. ఏడు వాహనాలు స్వాధీనం
- గాడ్లగూడెం శివారులో పోలీసుల తనిఖీలు



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 27 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలంలోని గాడ్లగూడెం గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ బి. సాయి కిషోర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారంపై పెద్దవాగు ప్రాజెక్టు వాగు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణాకు పాల్పడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఇసుక లోడుతో ఉన్న నాలుగు ట్రాక్టర్లు, రెండు ఖాళీ ట్రాక్టర్లు, ఒక ట్రాక్టర్ ఇంజన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

ఏడు వాహనాలు స్వాధీనం

అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించి పట్టుబడిన వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను నమోదు చేసి, కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎల్లారెడ్డిలో 29న వాహనాల బహిరంగ వేలం

ఉదయం 11 గంటలకు వేలం.. 9 గంటలకే హాజరు కావాలి: ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 27/అక్షరం న్యూస్: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 29న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎల్లారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ తెలిపారు. కామారె డ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారుల ఆ దేశాల మేరకుఈ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 29న ఉదయం 11 గంటలకు ఎల్లారెడ్డి ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం ప్రక్రియ చే పట్టనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనడానికి ఆస క్తి గల అభ్యర్థులు అదే రోజు ఉదయం 9 గంటలకు ఎ క్సైజ్ స్టేషన్‌కు హాజరు కావాలని సూచించారు. ఆసక్తిగ ల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ మంగమ్మ కోరారు.

మాదకద్రవ్య రహిత భారతదేశమే లక్ష్యం

కామారెడ్డిలో నషా ముక్త్ అభియాన్: వ్యాసరచనపోటీ, అవగాహన ర్యాలీ..



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/అక్టోబర్ 27/అక్షరం న్యూస్: మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్‌క్రాస్ జిల్లాసమన్వయ సభ్యుడు డాక్టర్ బాలు విలువ్చనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు రేపు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 గంటలకు కర్షక్ బి.ఎడ్. కళాశాలలో ఇంటర్,డిగ్రీ, పీజీ విద్యార్థులకు మా దకద్రవ్య రహిత భారతదేశం' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించనున్నారు.ఉదయం 10 గంటలకు ని జాంసాగర్ చౌరస్తా వద్ద మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ చేపట్టనున్నారు. అనం తరం ఉదయం11 గంటలకు రాష్ట్ర గవర్నర్‌తో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్ర మంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ సంజీవరెడ్డి, రాష్ట్ర ఈసీ స భ్యుడు జైపాల్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు, వివిధ కళాశాల ల విద్యార్థులు పాల్గొననున్నారు. యువత మాదకద్రవ్యా లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని డాక్టర్ బాలుకోరారు.కార్య క్రమంలో విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఫైనల్‌కు కాజల్, నీలమ్

అస్తానా: వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ రెజ్లర్లు కాజల్ ధోచక్, నీలమ్ సిరోహి ఫైనల్ చేరి చరిత్ర సృష్టించారు. ఈ టోర్నీ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో ఇద్దరు భారత మహిళా రెజ్లర్లు ఫైనల్ చేరడం ఇదే మొదటిసారి. 18 ఏండ్ల కాజల్ మహిళల 76 కిలోల సెమీస్ పోరులో 10-7తో ఐపెరి మెడెట్ కిజి (కిర్గిస్థాన్)ను ఓడించింది. 50 కేజీల కేటగిరీ సెమీస్‌లో నీలమ్ 7-3తో జీనెప్ బయనోవ (కజకిస్థాన్)పై గెలిచి స్వర్ణ పోరుకు దూసుకెళ్లింది. 2021 ఎడిషన్‌లో అన్ను మాలిక్ ఫైనల్ చేరి రజతం నెగ్గడమే ఈ టోర్నీలో ఇప్పటిదాకా భారత అత్యుత్తమ ప్రదర్శన. కాగా, 65 కిలోల సెమీస్‌లో ఓడిన రంజిత కాంస్యం కోసం పోటీ పడనుంది.

అంకమ్మ చెరువు రైట్ కెనాల్ గండికి మోక్షమెప్పుడు?

- **రెండేళ్లుగా రైతుల ఎదురుచూపులు.. అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన**
- **మట్టి పోసి చేతులు దులుపుకున్నారంటూ రైతుల విమర్శలు**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 27 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలంలోని అంకమ్మ చెరువు రైట్ కెనాల్‌కు గండిపడి రెండేళ్లు గడుస్తున్నా శాశ్వత పరిష్కారం లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండినప్పటికీ కాలువకు పడిన గండి కారణంగా ఎగువ ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందడం లేదని వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో సాగు కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గండిని శాశ్వతంగా పూడ్చాలని కోరుతున్నారు.

గండి కారణంగా ఎగువ రైతులకు సాగునీటి కష్టాలు



అంకమ్మ చెరువు నిండినా రైట్ కెనాల్ ద్వారా నీరు సక్రమంగా ప్రవహించడం లేదని రైతులు చెబుతున్నారు. కాలువ ప్రారంభ ప్రాంతంలోని రైతులకు మాత్రమే ఉడుపు నీరు అందుతుండగా, గండికి ఎగువన ఉన్న రైతులకు నీరు చేరడం లేదని పేర్కొంటున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల వరకు ప్రవహించాల్సిన కాలువ నీరు గండి కారణంగా తమ పొలాలకు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నీటిని కొనుగోలు చేసి సాగు చేయాల్సిన దుస్థితి

కాలువ ద్వారా సాగునీరు అందకపోవడంతో ఎగువ ప్రాంత రైతులు బోర్లపై ఆధారపడాల్సి వస్తోందని, అవసరమైన నీటిని కొనుగోలు చేసి పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. దీంతో సాగు ఖర్చులు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

పది ట్రాక్టర్ల మట్టితో తాత్కాలిక మరమ్మతులేనా?

గతంలో పలుమార్లు అధికారులకు సమస్యను వివరించినప్పటికీ, గండి వద్ద సుమారు పది ట్రాక్టర్ల మట్టిని పోసి తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేశారని రైతులు ఆరోపిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో సమస్య యథాతథంగా కొనసాగుతోందని పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి

చెరువులో నీరు ఉన్నప్పటికీ కాలువ గండి కారణంగా సాగునీరు అందకపోవడం తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైట్ కెనాల్ గండిని శాశ్వతంగా పూడ్చి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫైనల్‌కు కాజల్, నీలమ్

అస్తానా: వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ రెజ్లర్లు కాజల్ ధోచక్, నీలమ్ సిరోహి ఫైనల్ చేరి చరిత్ర సృష్టించారు. ఈ టోర్నీ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో ఇద్దరు భారత మహిళా రెజ్లర్లు ఫైనల్ చేరడం ఇదే మొదటిసారి. 18 ఏండ్ల కాజల్ మహిళల 76 కిలోల సెమీస్ పోరులో 10-7తో ఐపెరి మెడెట్ కిజి (కిర్గిస్థాన్)ను ఓడించింది. 50 కేజీల కేటగిరీ సెమీస్‌లో నీలమ్ 7-3తో జీనెప్ బయనోవ (కజకిస్థాన్)పై గెలిచి స్వర్ణ పోరుకు దూసుకెళ్లింది. 2021 ఎడిషన్‌లో అన్ను మాలిక్ ఫైనల్ చేరి రజతం నెగ్గడమే ఈ టోర్నీలో ఇప్పటిదాకా భారత అత్యుత్తమ ప్రదర్శన. కాగా, 65 కిలోల సెమీస్‌లో ఓడిన రంజిత కాంస్యం కోసం పోటీ పడనుంది.

35 బంతుల్లోనే వంద

- **80 బంతుల్లోనే 199 టార్గెట్ ఉఫ్**
- **మూడో టీ20లో భారత్ పరుగుల తుఫాన్**
- **దంచికొట్టిన అభిషేక్, సూర్యవంశీ**
- **3-0తో సిరీస్ నెగ్గిన టీమిండియా**

అర్నబ్ తుఫాన్ భారత తీరాన్ని వణికిస్తుంటే.. న్యూజిలాండ్ లోని తీర పట్టణం వెల్లింగ్టన్‌లో అభిషేక్ శర్మ పరుగుల తుఫాన్ సృష్టించాడు! ఈ జమానాలో బంతిని తనకంటే బలంగా కొట్టే మొనగాడే లేడని నిరూపిస్తూ.. ఫోర్లు, సిక్సర్ల సుడిగాలితో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు..! అసలు సిక్సర్లు బాదడం ఇంత సులువా? సెంచరీ కొట్టడం అంత ఈజీనా? అన్నట్లుగా మైదానంలో విధ్వంసం చేశాడు..! నిప్పుకు వాయువు తోడైనట్లు 35 బంతుల్లోనే శతకొట్టిన శర్మ స్పీడ్‌కు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ వీరబాదుడు జతకలిసింది.! ఈ ఇద్దరు మొనగాళ్లు ప్రత్యర్థిపై రవ్వంతైనా దయలేకుండా చెలరేగడంతో భారత్ 2.2 ఓవర్లలోనే 50.. 5 ఓవర్లలో 100.. పవర్ ప్లేలో 118.. 7.4 ఓవర్లలోనే 150 పరుగులతో రికార్డుల దుమ్ముదులిపింది. విధ్వంసానికి పరాకాష్టలా సాగిన వీళ్ల ఆటతో 199 పరుగుల లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఊదేసి క్రికెట్ ప్రపంచాన్ని మరోసారి నివ్వెరపరిచింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ బ్లాక్‌క్యాప్స్ టీమ్ ప్లేయర్ల మైండ్ బ్లాంక్ చేస్తూ.. తీన్‌మార్ కొట్టింది.

వెల్లింగ్టన్: యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ (38 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 113), బీహార్ బుడ్డోడు వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 45) తమ పవర్ హిట్టింగ్‌తో అభిమానులకు పూనకాలు తెప్పించిన వేళ ముచ్చటగా మూడో టీ20 మ్యాచ్‌లోనూ న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ హ్యాట్రిక్ సాధించింది. మంగళవారం జరిగిన ఈ పోరులో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఐదు టీ20ల సిరీస్‌ను మరో రెండుమ్యాచ్‌లు మిగిలుండగానే 3-0తో కైవసం చేసుకుంది.

ప్రత్యర్థి ఇచ్చిన 199 పరుగుల లక్ష్యాన్ని నాలుగు వికెట్లు కోల్పోయి మరో 40 బంతులుండగానే ఛేదించింది. కెప్టెన్ శాంట్నర్ (1/17) తప్ప మిగతా బౌలర్లంతా ఓవర్‌కు 13 కంటే ఎక్కువ రన్స్ ఇచ్చుకున్నారు. తొలుత కివీస్ 20 ఓవర్లలో 198/3 స్కోరు చేసింది. డారిల్ మిచెల్ (52 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 89 నాటౌట్), ఫిన్ అలెన్ (40), బెవాన్ జాకబ్స్ (39 నాటౌట్) రాణించారు. అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. నాలుగో టీ20 శుక్రవారం అక్లాండ్‌లో జరుగుతుంది.

హిట్టింగ్ ఎగ్జిబిషన్

క్లిష్టమైన పిచ్, సవాల్ విసిరే వాతావరణంలో భారత్ ముందు మంచి లక్ష్యాన్ని ఉంచిన న్యూజిలాండ్.. మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో నిలవాలన్న లక్ష్యంతో బౌలింగ్ ఆరంభించింది. కానీ, హిట్టింగ్ ఎగ్జిబిషన్‌ను తలపించిన భారత ఓపెనర్ల వీరబాదుడు దెబ్బకు ఆ జట్టు ఆశలు తొలి ఓవర్లోనే ఆవిరయ్యాయి. జాకబ్ డఫీ తొలి బంతినే బౌండ్రీ చేర్చి వైభవ్ తన ఉద్దేశం ఏంటో స్పష్టం చేశాడు. ఓపెనర్లు చెరో సిక్స్ కొట్టడంతో ఫస్ట్ ఓవర్లలోనే 26 పరుగులు వచ్చాయి. రెండో ఓవర్లో మిల్నేకు అభి 6,6,4తో స్వాగతం పలికి 17 రన్స్ రాబట్టాడు.



ఆ తర్వాత బాధితులు బ్రేస్‌వెల్, జెమీసన్. మూడో ఓవర్లో బ్రేస్‌వెల్‌ను 4, 6, 4తో శిక్షించిన అభి.. జెమీసన్‌ను రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో దండించి 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. తానేం తక్కువా అన్నట్టు ఆరో ఓవర్లో వైభవ్ మూడు ఫోర్లతో పాటు పాయింట్ మీదుగా తన మార్కు సిక్స్ కొట్టడంతో పవర్ ప్లేను భారత్ 118 రన్స్‌తో ముగించింది. ఫీల్డింగ్ విస్తరించిన తర్వాత కూడా వేగం తగ్గించని అభి.. బ్రేస్‌వెల్ వేసిన ఏడో ఓవర్లో మరో రెండు ఖతర్నాక్ సిక్సర్లతో అలరించాడు. ఫ్రంట్‌ఫుట్‌ను లైన్ నుంచి పక్కకు జరిపి ఆఫ్ సైడ్ వైపు అలవోకగా సిక్సర్లు కొట్టిన ఓపెనర్లు.. కాలును లైన్ అడ్డంగా కదిలించి లెగ్-సైడ్ వైపు స్వేచ్ఛగా షాట్లు ఆడారు.ఈ తరహా షాట్లతో శర్మ మైదానం నలుమూలలా విరుచుకుపడుతుంటే.. సూర్యవంశీ ఆట కూడా చిన్నబోయినట్టు కనిపించింది. చివరకు ఏడో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన ఫిషర్ తొలి బంతిని గాల్లోకి లేపిన వైభవ్ డారిల్‌కు క్యాచ్ ఇవ్వడంతో తొలి వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యం ముగిసినా.. కివీస్‌కు ఊరట దక్కలేదు. అదే ఓవర్లో మరో రెండు సిక్సర్లు బాదిన అభి తన ఫాస్టెస్ట్ (30 బంతుల్లో) సెంచరీ రికార్డును బ్రేక్ చేసేలా కనిపించాడు. శాంట్నర్ పొదుపుగా బౌలింగ్ చేసినా.. జెమీసన్ బౌలింగ్‌లో ఫోర్‌తో శతకం పూర్తి చేసుకొని మైదానంలో ధ్యాన ముద్రతో సంబరాలు చేసుకున్న శర్మ.. మరో 6,4 బాది ఆఖరి బాల్‌కు ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి తన సునామీ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అప్పటికి మరో పది ఓవర్లలో భారత్‌కు 20 పరుగులు అవసరం అయ్యాయి. శాంసన్ (18), అయ్యర్ (5) ఔటైనా మరో 3.2 ఓవర్లలోనే టీమిండియా టార్గెట్‌ను అందుకుంది.

డారిల్ ధనాధన్

తొలుత డారిల్ మిచెల్ ఫామ్‌లోకి వచ్చి మెరుపు ఇన్నింగ్స్ ఆడినా.. డెత్ ఓవర్లలో భారత బౌలర్లు కట్టడి చేసి కివీస్ స్కోరు 200 దాటకుండా చూశారు. టాస్ నెగ్గి మూడోసారి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ అయ్యర్ నిర్ణయానికి న్యాయం చేసిన పేసర్ అర్ష్‌దీప్ తన రెండో బంతికే ఓపెనర్ టిమ్ సిఫర్ట్ (2)ను ఔట్ చేశాడ. కానీ, ఫిన్ అలెన్‌కు తోడైన డారిల్ కౌంటర్ ఎటాక్ చేస్తూ రెండో వికెట్‌కు 86 పరుగులు జోడించాడు. పవర్ ప్లేలో పర్ఫెక్ట్ లెంగ్త్‌లో బంతులు వేయలేకపోయిన భువీ బౌలింగ్‌లో చెరో సిక్స్ కొట్టిన ఈ ద్వయం తర్వాత ప్రిన్స్, స్పిన్నర్ అక్షర్‌నూ టార్గెట్ చేసింది. ఐదు సిక్సర్లతో దూకుడు చూపెట్టిన అలెన్... నితీశ్ వేసిన తొమ్మిదో ఓవర్లో నమన్ ధీర్ పట్టిన అద్భుత క్యాచ్‌కు వెనుదిరిగాడు. గ్లెన్ ఫిలిప్స్ (17) నిరాశ పరిచినా.. జాకబ్స్ తోడుగా డారిల్ జోరు కొనసాగించడంతో 16 ఓవర్లకే స్కోరు 150 దాటింది. కానీ, ఆఖరి ఓవర్లలో భువీ, ప్రిన్స్, అర్ష్‌దీప్ మెరుగ్గా బౌలింగ్ చేసి కివీస్ జోరును అడ్డుకున్నారు.



1 ఈ ఫార్మాట్‌లో భారత్ ఫాస్టెస్ట్50 (2.2 ఓవర్లు), 100 (5 ఓవర్లు) స్కోర్లు చేసింది.

4 అంతర్జాతీయ టీ20ల్లో అభిషేక్‌కు ఇది 4వ శతకం. రోహిత్, మ్యాక్స్‌వెల్ (5) టాప్‌లో ఉన్నారు.

5 ఈ ఫార్మాట్‌లో ఐదు శతకాలను 40 బంతులలోపే చేసిన తొలి బ్యాటర్ అభిషేక్.

7 ఒక టీ20 ఇన్నింగ్స్‌లో 10 కంటే ఎక్కువ సిక్సర్లు బాదడం అభిషేక్ శర్మకు ఇది 7వ సారి. క్రిస్ గేల్ (18 సార్లు) తర్వాత అభిది రెండో స్థానం.

118 అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో పవర్ ప్లేలో అత్యధిక (118) పరుగులు చేసిన జట్టు భారత్. 2021లో సెర్బియాపై రొమేనియా 5.4 ఓవర్లలో చేసిన 116 పరుగులు రికార్డు బ్రేక్ అయింది.150 టీ20ల్లో భారత్ అత్యంత వేగంగా 7.4 ఓవర్లలోనే 150 పరుగులు చేసింది. 2024 ఐపీఎల్‌లో లక్నోపై సన్‌రైజర్స్ 8.2 ఓవర్లలో ఈ మార్కు అందుకుంది.11 టీ20 క్రికెట్‌లో అభిషేక్‌కు ఇది 11వ సెంచరీ. ఈ ఫార్మాట్‌లో అత్యధిక శతకాలు చేసిన భారత ఆటగాడిగా విరాట్ కోహ్లీ (10) రికార్డు బ్రేక్ చేశాడు.